# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 162 గురువారం 25-04-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# హరీశ్ రావు రాజీనామా పత్రాన్ని జేబులో సిద్ధంగా పెట్టుకోవాలి: రేవంత్ రెడ్డి

**-రామప్ప శివుడి సాక్షిగా, వేయి స్తంభాల గుడి సాక్షిగా, భద్రకాళి అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నానన్న రేవంత్**

**-పంద్రాగస్ట్ లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి హామీ**

**-అసెంబ్లీకి రాని కేసీఆర్ టీవీ స్టూడియోల్లో కూర్చొని గంటలపాటు ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శ**



హరీశ్ రావు తన రాజీనామా పత్రాన్ని జేబులో సిద్ధంగా పెట్టుకోవాలని... ఎందుకంటే పంద్రాగస్ట్ లోగా తాము రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మాదిరిగా హరీశ్ రావు మాట తప్పకూడదని సూచించారు. వరంగల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్ రావు సవాల్ చేశారని, అందుకే రాజీనామా పత్రం సిద్ధం చేసుకోవాలన్నారు. రామప్ప శివుడి సాక్షిగా, వేయి స్తంభాల గుడి సాక్షిగా, భద్రకాళి అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నా... పంద్రాగస్ట్ లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా... నీ సంగతి తేలుస్తానని హరీశ్ రావును ఉద్దేశించి అన్నారు.

అసెంబ్లీకి రాని కేసీఆర్ టీవీ స్టూడియోల్లో కూర్చొని గంటలపాటు ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. వరంగల్ అంటే దేశానికి తలమానికమైన పీవీ, కాళోజీ, జయశంకర్ సార్ గుర్తుకు వస్తారన్నారు. హైదరాబాద్ మాదిరి వరంగల్‌కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని... విమానాశ్రయం నిర్మిస్తామని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ నిర్వీర్యమైందని... వీసీతో పాటు బోధనాసిబ్బందిని నియమిస్తామన్నారు.కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అద్భుతమైతే కనుక తనతో చర్చకు సిద్ధం కావాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. దమ్ము, ధైర్యం ఉంటే కాళేశ్వరంపై చర్చకు రావాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే నాయకులు కావాలని వ్యాఖ్యానించారు. ఎంపీ టిక్కెట్ కోసం కడియం శ్రీహరి తమను సంప్రదించలేదని స్పష్టం చేశారు. ఆయన వద్దకే కాంగ్రెస్ నేతలు వెళ్లారన్నారు. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని.. కానీ మేడిగడ్డ మేడిపండు అయింది... సుందిళ్ల సున్నా అయిందని ఎద్దేవా చేశారు.కెసిఆర్‌ను నమ్మితే నట్టేటముంచుడు ఖాయమని%ొ%.బిడ్డకోసం సికింద్రాబాద్ సీటును తాకట్టుపెట్టి పద్మారావు పరువుతీసేందుకే పోటీకి దింపాడని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కెసిఆర్‌ను నమ్మితే పద్మారావు నట్టేటమునిగినట్లేనని. ఈ సీటును బిడ్డకోసం బిజెపి తాకట్టు పెట్టాడని పేర్కొన్నారు. పద్మారావు నామినేషన్‌కు కెసిఆర్, కెటిఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. సికింద్రాబాద్‌లో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే%ొ%కేంద్రంలో అదే పార్టీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.గత ఇరవై ఏళ్లుగా ఇదే జరుగుతోందని, మళ్లీ ఇదే పునరావృతం అవుతుందని%ొ%.మహంకాళీ అమ్మవారి ఆశీస్సులతో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గెలుస్తోందని, దానం నాగేందర్ కేంద్రప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహించబోతున్నారన్నారు. బిజెపి నాయకులు గెలిచి కేంద్ర మంత్రులైనా%ొ%హైదరాబాద్‌కు చేసింది ఏమిలేదని, వరదలు వచ్చి నగరం అతలాకుతలమైతే కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి చిల్లిగవ్వ తేలేదన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

**ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత**

**మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ**

**ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం**




హైదరాబాద్: రాష్ట్ర ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడులయ్యాయి. ఈ పరీక్షల్లో మొదటి సంవత్సరం 60.01 శాతం ఉత్తీర్ణత సాధించగా, రెండో సంవత్సరం 64.19 శాతం మంది ఉత్తీర్ణతను సాధించారు. ఈసారి ఫలితాల్లో బాలికలదే పై చేయి. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 68.35 శాతం మంది బాలికలు ఉత్తీర్ణతను సాధించగా, సెకండియర్‌లో 72.53 శాతం బాలికలు పాస్ అయ్యారు.మరోవైపు ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 51.5 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించగా, రెండో ఏడాది 56.1 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. బుధవారం నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా, పరీక్షల విభాగం అధికారులు పాల్గొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు 4,30,413 మంది విద్యార్థులు రాయగా, 2,62,829 మంది ఉత్తీర్ణులు కాగా, 60.5 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే ద్వితీయ సంవత్సరంలో 4,01,445 మంది పరీక్షలు రాయగా, 2,78,856 మంది ఉత్తీర్ణులు కాగా, 64.8 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం ఫలితాలలో జనరల్‌లో 1,70,212 మంది విద్యార్థులు ఎ గ్రేడ్ సాధించగా, 60,713 మంది బి గ్రేడ్, 23,650 సి గ్రేడ్, 8,254 మంది డి గ్రేడ్ సాధించారు.ఒకేషనల్‌లో 15,813 మంది మంది విద్యార్థులు ఎ గ్రేడ్, 8,272 మంది బి గ్రేడ్, 318 మంది సి గ్రేడ్, 29 మంది డి గ్రేడ్ సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం రెగ్యులర్‌లో 1,77,019 మంది విద్యార్థులు ఎ గ్రేడ్ సాధించగా,27 మంది ప్రైవేట్ విద్యార్థులు ఎ గ్రేడ్ సాధించారు. రెగ్యులర్‌లో 68,378 మంది, ప్రైవేట్‌లో 25 మంది బి గ్రేడ్, రెగ్యులర్‌లో 25,478 మంది, ప్రైవేట్‌లో 16 మంది సి గ్రేడ్, రెగ్యులర్‌లో 7,981 మంది, ప్రైవేట్‌లో 16 మంది డి గ్రేడ్ సాధించారు. ఒకేషనల్‌లో రెగ్యులర్‌లో 17,265, ప్రైవేట్‌లో 31 ఎ గ్రేడ్ సాధించగా, బి గ్రేడ్‌లో 9,600 మంది, సి గ్రేడ్‌లో రెగ్యులర్‌లో 465,డి గ్రేడ్‌లో రెగ్యులర్‌లో 16 మంది ఉత్తీర్ణత సాధించారు.ఇంటర్ ఫలితాలలో బాలికలే పైచేయి సాధించారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో రాష్ట్ర సగటు 60.01 శాతం నమోదుకాగా, బాలికల ఉత్తీర్ణత 68.35 శాతం నమోదైంది. అలాగే ద్వితీయ సంవత్సర ఫలితాలలో రాష్ట్ర సగటు 64.19 శాతం నమోదుకాగా, బాలికల ఉత్తీర్ణత 72.53 శాతం నమోదైంది. ప్రథమ సంవత్సరం జనరల్‌లో 2,17,716 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా, 1,49,331 ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్‌లో 23,966 మంది బాలికలు హాజరు కాగా, 15,859 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం జనరల్‌లో 2,12,697 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా, 1,13,498 మంది ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్‌లో 24,344 మంది హాజరుకాగా, 8,573 మంది ఉత్తీర్ణత నమోదైంది. అలాగే ద్వితీయ సంవత్సరంలో జనరల్‌లో 2,05,381 మంది బాలికలు హాజరు కాగా, 1,55,5000 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం జనరల్‌లో 1,96,064 మంది బాలురు పరీక్షలకు హాజరుకాగా, 1,23,356 మంది ఉత్తీర్ణులయ్యారు.

### గురుకుల కళాశాలల్లో మెరుగైన ఫలితాలు

ఇంటర్ ఫలితాలలో గురుకుల కళాశాలలు, ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన ఫలితాలు నమోదయ్యాయి. బిసి గురుకులాల్లో ప్రథమ సంవత్సరంలో 71.35 శాతం, ద్వితీయ సంవత్సరంలో 82.87 ఫలితాలు నమోదు కాగా, టిఎస్ఆర్‌జెసిలో ప్రథమ సంవత్సరంలో 56.84 శాతం, ద్వితీయ సంవత్సరంలో 92.53 శాతం ఫలితాలు నమోదయ్యాయి. అలాగే సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో 75.85 శాతం, ద్వితీయ సంవత్సరంలో 83.23 శాతం ఫలితాలు నమోదు కాగా, ఎస్‌టి గురుకులాల్లో 69.77 శాతం, 81.52 శాతం, మైనార్టీ గురుకులాల్లో ఫస్టియర్‌లో 72.84 శాతం, సెకండియర్‌లో 83.65 శాతం ఫలితాలు నమోదయ్యాయి. మోడల్ స్కూళ్లలో ఫస్టియర్‌లో 50.32 శాతం, సెకండియర్‌లో 65.42 శాతం, కెజిబివిలలో ఫస్టియర్‌లో 67.19 శాతం, సెకండియర్‌లో 77.42 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ప్రభుత్వ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో 38.21 శాతం, ద్వితీయ సంవత్సరంలో 49.13 శాతం, ప్రైవేట్ ఎయిడెడ్‌లో ప్రథమ సంవత్సరంలో 44.95 శాతం , ద్వితీయ సంవత్సరంలో 45.56 శాతం ఉత్తీర్ణత నమోదయ్యాయి.రాష్ట్ర ఇంటర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా విద్యార్థులు సత్తాచాటారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలవగా, 71.58 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లా ద్వితీయ స్థానంలో, ములుగు జిల్లా 70.01 శాతం ఉత్తీర్ణతతో తృతీయ స్థానంలో నిలిచాయి. కామారెడ్డి జిల్లాలో అత్యల్పంగా 34.81 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అదేవిధంగా సెకండియర్ ఫలితాల్లో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లాకు ద్వితీయ స్థానం, 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లాకు తృతీయ స్థానం దక్కాయి.కామారెడ్డి జిల్లాలో అత్యల్పంగా 44.29 శాతం ఉత్తీర్ణత నమోదైంది.ఇంటర్మీయేట్ ఫలితాలలో గ్రూపుల వారీగా ఎంపిసిలో 68.52 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బైపిసిలో 67.34 శాతం, సిఇసిలో 41.73 శాతం, హెచ్ఇసిలో 31.57 శాతం, ఎంఇసిలో 50.51 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అదేవిధంగా సెకండియర్ ఎంపిసిలో 73.85 శాతం,బైపిసిలో 67.52 శాతం, సిఇసిలో 44.81 శాతం, హెచ్ఇసిలో 43.51 శాతం, ఎంఇసిలో 59.93 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు.ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24వ తేదీ నుంచి జూన్ 1 వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఈ పరీక్షలకు

మిగతా 2లో

# దోచుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం.. చనిపోయినవాళ్లనూ వదలరట: మోదీ

**కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రధాని**

**వారసత్వ పన్ను ప్రతిపాదించాలనే యోచనలో కాంగ్రెస్ ఉందని విమర్శ**

**'జిందగీ కె సాత్ భీ, జిందగీ కే బాద్ భీ' అంటూ ఎల్ఐసీ స్లోగన్ చెప్పిన మోదీ**



హైదరాబాద్:ప్రజలను దోచుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, చనిపోయిన వారిని కూడా దోచుకోవాలనే ఆలోచనలో ఉందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఈమేరకు ఛత్తీస్ గఢ్ లోని సుర్గుజాలో బీజేపీ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ బుధవారం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులు దోచుకుంటుందని తాను చెప్పిన మాటలు నిజమని ఆ పార్టీ నేతలే పరోక్షంగా నిర్ధారిస్తున్నారని అన్నారు. ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని ఒక్కొక్కటిగా నేతలు బయటపెడుతున్నారని వివరించారు. నిజాలు బయటపడుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యలను ఉదాహరిస్తూ.. బతికున్నంత కాలం కాంగ్రెస్ పార్టీ మిమ్మల్ని దోచుకుంటుంది, చనిపోయాక కూడా మీ ఆస్తులను కాజేస్తుందని మోదీ ఆరోపించారు.ఈ సందర్భంగా ఎల్ఐసీ కంపెనీ స్లోగన్ ను మోదీ ప్రస్తావించారు. 'జిందగీ కే సాత్ భీ, జిందగీ కే బాద్ భీ' అన్నట్లు మీరు కష్టపడి సంపాదించిన సొమ్మును ట్యాక్స్ ల రూపంలో కాంగ్రెస్ లాక్కుంటుందని చెప్పారు. చనిపోయాక మీరు మీ కుటుంబ సభ్యులకు వదిలి వెళ్లే ఆస్తులను ఎలా కాజేయాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు అర్థమవుతోందని ఆరోపించారు. ఆ పార్టీ సీనియర్ నేత (శామ్ పిట్రోడా పేరు ప్రస్తావించకుండానే) వ్యాఖ్యలే దీనికి నిదర్శనమని మోదీ చెప్పారు. జీవితాంతం కష్టపడి సంపాదించిన సొమ్మును తమ పిల్లలకు అప్పజెప్పే వీలులేకుండా చేయాలనుకుంటోందని కాంగ్రెస్ పార్టీపై మోదీ ధ్వజమెత్తారు. 'బతికున్నపుడు కాంగ్రెస్ విధించే పన్నులు చెల్లించలేక మీరు ఇబ్బంది పడతారు.. చనిపోతూ మీరు వదిలివెళ్లిన ఆస్తులపై పన్నులు చెల్లించలేక మీ పిల్లలు అవస్థ పడాల్సి వస్తుంది' అని మోదీ హెచ్చరించారు.అమెరికాలో అమలవుతున్న వారసత్వ పన్నును కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా మెచ్చుకున్నారు.

# ఎన్నికలను మేం నియంత్రించలేం

## వీవీప్యాట్ కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో100 శాతం వీవీ ప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లపై సుప్రీం కోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను నియంత్రించే అధికారం తమకు లేదని న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం పనితీరును తాము నిర్దేశించలేమని వెల్లడించింది. ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఈవీఎం ఓట్లతో వీవీ ప్యాట్ స్లిప్పులను క్రాస్ వెరిఫై చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు బుధవారం మరోసారి విచారణ జరిపింది. వాస్తవానికి దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉంది.అయితే ఈ అంశంలో ఇంకా తమకు సందేహాలు ఉండటంతో ధర్మాసనం స్పష్టత కోరింది. ఈ క్రమం లోనే కేంద్ర ఎన్నికల సంఘానికి కొన్ని ప్రశ్నలు సంధించింది. ఈవీఎంలో మైక్రో కంట్రోలర్ ఎక్కడ ఉంటుంది. కంట్రోలింగ్ యూనిట్ లోనా లేదా వీవీ ప్యాట్ లోనే ? అని ప్రశ్నించింది. మైక్రో కంట్రోలర్ అనేది ఒకసారి రూపొందించిన ప్రోగ్రామా , కాదా ?అన్నది నిర్ధారించాలని సూచించింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ మధ్యాహ్నం ఈసీ అధికారులు న్యాయస్థానం ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. ఎన్నికల సంఘం వివరణను పరిశీలించిన ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. " మా సందేహాలను ఈసీ నివృత్తి చేసింది. మీ (పిటిషనర్ ) ఆలోచనా ధోరణిని మేం మార్చలేం. కేవలం అనుమానాలను ఆధారం చేసుకుని ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేం.

# అది మీ రికార్డు పోలింగ్ కంటే ఎక్కువే

## పాశ్చాత్య మీడియాకు జై శంకర్ కౌంటర్

న్యూఢిల్లీ : భారత ఎన్నికల ప్రక్రియపై పాశ్చాత్య మీడియా కథనాలను విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఖండించారు. రాజకీయ నేతల్లాగా భావిస్తూ వారు ఈ కామెంట్లు చేస్తున్నారని విమర్శించారు. " మన ఎన్నికల అంశంపై పాశ్చాత్య మీడియా నుంచి నాకు పలువ్యాఖ్యలు వినిపించాయి. వారు మన ప్రజాస్వామ్యాన్ని విమర్శిస్తున్నది సరైన సమాచారం లేక కాదు. వారు కూడా మన ఎన్నికల్లో రాజకీయ నేతల్లాగానే ఆలోచిస్తూ ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. వేసవిలో ఎండలు మండిపోతుంటే , ఈ సమయంలో ఎందుకు పోలింగ్ నిర్వహిస్తున్నారని అంటున్నారు. ఇంత వేడిలో కూడా మా అత్యల్ప ఓటింగ్ శాతం%ొ% మీ రికార్డు స్థాయి ఓటింగ్ కంటే ఎక్కువగా ఉంటుందని చెప్పాలనుకుంటున్నా" అని మంత్రి కౌంటర్ ఇచ్చారు." వారు మన ఈవీఎంలు, ఎన్నికల కమిషన్, చివరకు మన వాతావరణ పరిస్థితులను కూడా ప్రశ్నిస్తారు. వాటన్నింటిని ఎదుర్కొనేందుకు మనం దృఢంగా ఉండాలి" అని వ్యాఖ్యానించారు. దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల్లో మరోసారి బీజేపీకి అధికారం ఇవ్వాలని, ప్రధాని మోడీ తోనే దేశాభివృద్ధి జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన అన్నారు. పదేళ్లకు పూర్వం దేశ పరిస్థితి ఏంటిమోడీ అధికార పగ్గాలు చేపట్టాక ఎలా ఉందనే విషయం ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

సంబంధించిన ఫీజును గురువారం(ఏప్రిల్ 25) నుంచి మే 2వ తేదీలోపు చెల్లించాలని అధికారులు పేర్కొన్నారు. అలాగే రీ వ్యాల్యుయేషన్, రీ వెరిఫికేషన్ కోసం మే 2వ తేదీలోగా ఫీజు చెల్లించాలని అన్నారు. రీ కౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ.100, స్కాన్ చేసిన జవాబు పత్రాలు, రీ వెరిఫికేషన్ కోసం ఒక్కో పేపర్‌కు రూ.600 చెల్లించాలని పేర్కొన్నారు.ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఎలాంటి సందేశాలు ఉన్నా %ప్తవశ్రీజూ౯వం౧-అవవ్‌వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.అఅ%కి ఈమెయిల్ చేస్తే మీ సందేహాలు నివృత్తి అవుతాయి. లేకపోతే 040 24655027కి ఫోన్ చేయవచ్చు. కొంత మంది విద్యార్థులు పాసు కాలేదని, తక్కువ మార్కులు వచ్చాయని ఏవైనా అఘాయిత్యాలకు పాల్పడే అవకాశం ఉందని, అలాంటి వారు ఈ ఫలితాలను సీరియస్‌గా తీసుకోకుండా తర్వాత ఏం చేయాలో ఆలోచించాలని విద్యాశాఖ సూచించింది. ఇలాంటి విద్యార్థుల కోసం టెలీమానస్ అనే సెంటర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే విద్యార్థులకు కావాల్సిన మానసిక ఉత్సాహాన్ని సైకాలజిస్ట్‌లు అందిస్తారు.

# 90 శాతం జనాభాకు న్యాయం దక్కడమే నా జీవితాశయం

న్యూఢిల్లీ :. తమ మేనిఫెస్టో చూసి ప్రధాని మోడీ భయకంపితులయ్యారని ఆయన వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా తాను ఓబిసినంటూ ప్రతిఒక్కరికి చెప్పుకుంటున్న మోడీ తాను కుల గణన గురించి మాట్లాడడం ప్రారంభించగానే అసలు కులమే లేదంటూ మాట్లాడుతున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. అసలు కులమే లేకపోతే నేను ఓబిసిని అంటూ ఎందుకు చెప్పుకున్నారని ప్రధాని మోడీని రాహుల్ నిలదీశారు. ఆ తర్వాత పేద, ధనిక అనే రెండే కులాలు ఉన్నాయంటూ మోడీ చెప్పడం ప్రారంభించారని, ఆయన మాటలే నిజమైతే పేదలను లెక్కిద్దామని, 90 శాతం పేదలు దళితులు, ఆదివాసీలు, ఓబిసిలే ఉంటారని రాహుల్ చెప్పారు.సంపన్నులలో ఈ కులాల వారు మీకు కనపడరని ఆయన అన్నారు. తనకు ఇది రాజకీయ సమస్య కాదని, ఇది తనకు జీవితాశయమని రాహుల్ చెప్పారు. రాజకీయ సమస్యలకు, జీవాతాశయానికి చాలా తేడా ఉంటుందని, రాజకీయాలలో రాజీపడడాలు ఉంటాయి కాని జీవితాశయాలలో ఉండవని ఆయన అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తమ ప్రథమ ఎజెండా కులగణనేనని ఆయన ప్రకటించారు. దేశంలోని మీడియా, న్యాయ వ్యవస్థ, ప్రైవేట్ ఆసుపత్రులు, బడా కంపెనీలు వంటి రంగాలలో దళితులు, ఆదివాసీలు, ఓబిసిల ఉనికి చాలా తక్కువగా ఉందని ఆయన తెలిపారు.నాకు కులాల పట్ల ఆసక్తి లేదు.

నాకు న్యాయం అంటేనే ఆసక్తి. నేడు దేశంలోని 90 శాతం మందికి అన్యాయం జరుగుతోంది. న్యాయం జరగాలని నేను మాట్లాడిన ప్రతిసారి దేశంలో చీలికలు తేవడానికి ప్రయత్నిస్తున్నారంటూ ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారు. భారతదేశానికి మంచి జరగాలని దేశభక్తి ఉన్న ప్రతిఒక్కరూ కోరుకుంటారు. అందు కోసం 90 శాతం జనాభా శక్తిని మనం వినియోగించుకోవాలి.

తమను తాము దేశభక్తులమని చెప్పుకుంటున్న వారు ఎక్స్‌రే అంటే భయపడిపోతున్నారు అంటూ రాహుల్ వ్యాఖ్యానించారు. తన ఆర్థిక ఎజెండాను ఆయన వివరిస్తూ బడా వ్యాపార సంస్థలకు సాయం చేయకూడదని లేదా ప్రోత్సహించకూడదని తాను చెప్పడం లేదని, వారికి రూ. 100 ఇస్తే దేశంలోని 90 శాతం జనాభాకు కూడా అంతే మొత్తాన్ని ఇవ్వాలని తాను చెబుతున్నానని రాహుల్ చెప్పారు.కనీసం ఇందు కోసం చర్యలు తీసుకుంటామని కూడా వారి నోటి నుంచి రావడం లేదని ఆయన బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశంలోని బడుగు వర్గాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆమడ దూరంలో ఉంచుతోందని ఆయన ఆరోపించారు. అయోధ్యలో రామాలయం ప్రాంరభించినపుడు నేను మిమిల్ని(దళితులు, ఆదివాసీలు, ఓబిసిలు) చూడలేదు. పార్లమెంట్ భవనం ప్రారంభించినపుడు ఆదివాసీ మహిళ అయిన రాష్ట్ర ద్రౌపది ముర్ము అక్కడ లేరు. దీన్ని బట్టి అర్థమవుతున్నదేమిటంటే అధికారాన్ని పంచుకోవాల్సి వచ్చినపుడు మీకు అక్కడ స్థానం ఉండదు.దేశానికి ప్రథమ మహిళ అయిన ఘష్ట్రపతి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాల్సి ఉండగా ఆమెను దూరం పెట్టారు అంటూ రాహుల్ ఆరోపించారు.

తనపై జరుగుతున్న మాటల దాడిని ఆయన ప్రస్తావిస్తూ తనకు రాజకీయాలపై ఆసక్తి కాని శ్రద్ధ కాని లేవని మీడియా చెబుతుంటుందని ఆయన విమర్శించారు. భూ సేకరణ బిల్లు, నరేగా, నియంగిరి, భట్టా పర్సోల్ సీరియస్ అంశాలు కావా అని ఆయన ప్రశ్నించారు. దేశంలోని అత్యధిక శాతానికి చెందిన వర్గాల గురించి మట్లాడితే తనను రాజకీయాలకు నాన్ సీరియస్ అంటారని, అదే అమితాబ్ బచ్చన్, ఐశ్వర్యా రాయ్ గురించి మాట్లాడితే సీరియస్(సమస్యలు) అంటారని రాహుల్ మీడియాకు చురకలు అంటించారు.

# నన్ను చర్లపల్లి జైల్లో వేస్తామని అంటున్నారు.. నేను భయపడతానా?: కేసీఆర్

మిర్యాలగూడ:బిఆర్ఎస్ హయాంలో రెప్పపాటు కూడా విద్యుత్ పోలే.. బిఆర్ఎస్ హయాంలో మిగులు విద్యుత్ ఉండేలా చేశామన్నారు. మిషన్ భగీరథను సరిగా నడపలేని పరిస్థితి ఈ ప్రభుత్వానిదని కెసిఆర్ మండిపడ్డారు.రైతుబంధు ఇవ్వాలని కోరితే చెప్పుతో కొడతానని ఓ మంత్రి చెప్పారు. చెప్పులు మంత్రి దగ్గరనే కాదు రైతుల దగ్గర కూడా ఉంటాయని హితువు పలికారు. ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించారు. సాగర్ ఆయకట్ట కింద పంటలను ఎండపెట్టారని ధ్వజమెత్తారు. నన్న తిట్టి పబ్బం గడుపుకోవడే మంత్రుల పని అన్నారు. రైతులకు ఏటా బడ్జెట్ లో రూ. 15 వేల కోట్లు పెట్టామని కెసిఆర్ గుర్తుచేశారు.

మద్దతు ధరకు పంటలు కొని రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామని కెసిఆర్ వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వం మెడలు వంచి అన్ని పనులు చేపడతామని పేర్కొన్నారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు.. జైలుకు వెళ్లేందుకు కెసిఆర్ ఎన్నడూ భయపడలేదని హెచ్చరించారు. కెసిఆర్ భయపడితే తెలంగాణ వచ్చేదా?.. బోగస్ మాటలతో ఆరు హామాలకు పంగనామం పెట్టారని ఎద్దేవా చేశారు. కరెంటు లేదు.. ప్రభుత్వం ధాన్యం కొనడం లేదు.. మా బతుకులు ఆగమైనయ్ అంటూ రైతులు బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖరరావుతో ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు యాత్రలో భాగంగా మిర్యాలగూడకు వెళ్తున్న సమయంలో నల్గొండ మండలం ఆర్జాలబాయి వద్ద, మిర్యాలగూడ సమీపంలోని మాడ్గులపల్లిలో దాబా దగ్గర ఆగి స్థానిక నేతలు, ప్రజలతో కెసిఆర్ చర్చించారు. ఆర్జాలబాయి వద్ద ఐకెపి సెంటర్‌ను కెసిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు గన్నీ బ్యాగులతో ప్రదర్శన చేపట్టారు.కెసిఆర్‌తో రైతులు మాట్లాడుతూ, 20 రోజుల నుంచి కల్లాల్లో ఒడ్లుపోసుకొని కూసున్నామని ధాన్యం కొంటలేరని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేదని.. రైతు బతుకు అంతా ఆగమైందని తమ సమస్యలను కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లారు. బిఆర్ఎస్ హయాంలో నడి ఎండాకాలంలో నీళ్లు మత్తళ్లు దునికేవని.. మీరు ఉన్నప్పుడే అప్పుడే బాగుండే సార్.. మళ్లీ మీ పాలనే రావాలని నినదించారు. రైతుబంధు లేదని.. రూ.500 బోనస్ అని చెప్పినా బోగస్ అయ్యిందని విమర్శించారు.

కష్టపడి పండించి కల్లంల పోసిన ధాన్యాన్ని కొంటలేరని.. ఇక బోనస్ ఏమిస్తారు సార్ అని.. కాంగ్రెస్ పాలన అంత బోగస్ పాలన అయ్యిందంటూ విమర్శించారు. ఈ సందర్భంగా కెసిఆర్ స్పందిస్తూ.. మళ్లీ పోరాడి సాధించుకుందాం.. నీళ్లు కరెంటు మళ్లీ తెచ్చుకుందాం.. పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతకుముందు అన్నెపర్తి వద్ద కెసిఆర్ వాహనాన్ని రైతులు ఆపి తమ కష్టాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మాడ్గులపల్లి దాబా దగ్గర ఆగి రైతులతో సమస్యలు చర్చించిన సందర్భంగా రైతులు తాగునీరు, సాగునీరు సమస్యలు కెసిఆర్‌కు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా హెూటల్ యజమాని అందించిన ఛాయ్‌ను కెసిఆర్ స్వీకరించారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

**-అంగరంగ వైభవంగా ఎస్వీఎస్ స్కూల్ లో అనివాల్ డే సెలబ్రేషన్స్**
**-ఆమదలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ యాదవ్**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్24:** విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని ఆమదలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ యాదవ్ అన్నారు.బుధవారం ఆమదాలవలస ఎస్వీఎస్ స్కూల్ డైరెక్టర్ ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అనివాల్ డే సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఆమదలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు.క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో ఎస్వీఎస్ ముందంజలో ఉందని అన్నారు.అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ..ఐఐటి,నీట్ కోర్సులు కోసం బయట జిల్లాలకు పోకుండా స్థానిక స్కూల్లోని అందించడం సంతోషకరమని అన్నారు.స్కూల్ లో నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో మోహనరావు ఆప్కా వ్యవస్థాపకులు,సత్యమణి సూర్య స్కూల్ డైరెక్టర్, గోవిందరావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామాంజనేయ దళ్ సంస్థ కమిటీ సభ్యులు ఐక్యతగా పనిచేయాలి

**-తొర్రూర్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**
**-దంతాలపల్లి మండలంలో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**
**-సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్24:** ప్రతి కార్యకర్త శ్రీరామాంజనేయ దళ్ సంస్థ కమిటీ సభ్యులు ఐక్యతగా పనిచేయాలని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ అన్నారు.తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని పాటిమీద ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలని నిర్వహించి భక్తులకు అరటిపడ్లు పంపిణీ చేశారు.అనంతరం దంతాలపల్లి మండలంలో శ్రీరామాంజనేయ దళ్ సంస్థ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేసి 50మందికి పదవులు ఇవ్వడం జరిగింది.హనుమాన్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ... ధర్మం కోసం దేశం కోసం హిందు సనాతన ధర్మాని కాపాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సంఘం కార్యకర్తలు సలహాదారులు పేర్ల ముత్తయ్య,కిన్నెర శ్రీనివాస్,సెక్రెటరీ పేర్ల వీరస్వామి, జాయింట్ సెక్రెటరీ పేర్ల శ్రీనాథ్,కిన్నెర గురవయ్య, సిరిపాటి కందేరావు,అల్లం వెంకన్న,అల్లం రామనర్సయ్య,భూతం రామారావు,నర్కుటీ మంగయ్య,దంతాలపల్లి పెద్దమనుషులు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద తమిళనాడు రైతుల నిరసన

**పంటలకు మద్దతుధర, నదుల అనుసంధానం కోసం డిమాండ్**

**ప్రభుత్వం వినకుంటే వారణాసిలో ప్రధాని మోడీపై పోటీ చేస్తామని హెచ్చరిక**



న్యూఢిల్లీ : పంటలకు మద్దతు ధర కోరుతూ తమిళనాడుకు చెందిన రైతులు బుధవారం ఢిల్లీ లోని జంతర్‌మంతర్ వద్ద నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న రైతుల కపాలాలు, ఎముకలతో నిరసన తెలియజేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2019లో మోడీ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు అమలు చేయలేదని రైతులు మండి పడ్డారు. నదుల అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కొందరు రైతులు చెట్లెక్కి, మరికొందరు మొబైల్ టవర్ ఎక్కి నిరసన తెలియజేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకుంటే వారణాసిలో మోడీకి వ్యతిరేకంగా పోటీ చేస్తామని హెచ్చరించారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (న్యూఢిల్లీ ) దేవేష్ కుమార్ మహ్లా మాట్లాడుతూ దాదాపు 50 మంది రైతులు తమిళనాడు నుంచి వచ్చి నిరసన తెలిపారని, వీరిలో ఇద్దరు మొబైల్ టవర్ ఎక్కి ఆందోళన చేయగా వారిని కిందకు దించివేయడమైందని చెప్పారు. మరికొందరు చెట్లు ఎక్కడానికి ప్రయత్నించారన్నారు.అయితే ఆందోళనలో దాదాపు 100 మంది రైతులు పాల్గొన్నారు. వ్యవసాయం ద్వారా రెట్టింపు ఆదాయం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నట్టు తమిళనాడు రైతులు చెప్పారు. అలాగే రూ.5000 వరకు పెన్షన్, వ్యక్తిగత బీమా, నదులను అనుసంధానం చేయడం తదితర డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. రైతులు నిరసన తెలుపుతున్నారని తమకు పిలుపు రాగానే జంతర్‌మంతర్ వద్దకు స్కై లిఫ్ట్‌తో వెళ్లామని, మొబైల్ టవర్ నుంచి రైతులను కిందకు దించామని ఢిల్లీ ఫైర్ సర్వీస్ (డిఎఫ్ఎస్) సీనియర్ అధికారి తెలిపారు.

# వాస్తవ సమస్యలు మాట్లాడని మోడీ



వయనాడ్(కేరళ): బిజెపి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఎన్నికల ప్రచారంలో సైతం ప్రజల దృష్టిని వాస్తవ సమస్యల నుంచి మళ్లించడానికి ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం ఆరోపించారు. తన సోదరుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న కేరళలోని వయనాడ్ నియోజకవర్గంలో ఆమె ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ ధరల పెరుగుదల, నిరుద్యోగిత వంటి సమస్యలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి లోక్‌సభ ఎన్నికలు గొప్ప అవకాశమని ఆమె తెలిపారు. గత పదేళ్ల బిజెపి పాలనలో పెట్రోల్, డీజిల్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ఆమె తెలిపారు. అదే విధంగా నిరుద్యోగ సమస్య పెరిగిందని ఆమె చెప్పారు. అయితే ప్రధాని మోడీ, బిజెపి నాయకులకు ఈ సమస్యలు పట్టవని ఆమె విమర్శించారు. అభివృద్ధి గురించి, వాస్తవ సమస్యల గురించి వారు మాట్లాడరని ఆమె అన్నారు. ప్రజల జీవితాలకు సంబంధం లేని కొత్త అంశాలను వారు తెరపైకి తెస్తుంటారని ఆమె విమర్శించారు.

# దంతెవాడలో 18 మంది నక్సల్స్ లొంగుబాటు

దంతెవాడ: ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో బుధవారం 18 మంది నక్సలైట్లు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సల్స్‌లో ఒక మిలిషియా ప్లాటూన్ సెక్షన్ కమాండ్, ముగ్గురు మహిళలు ఉన్నట్లు దంతెవాడ ఎస్‌పి గౌరవ్ రాయ్ తెలిపారు. హుర్రేపాల్ పంచాయత్ మిలిషియా ప్లాటూన్ సెక్షన్ కమాండర్‌గా పనిచేస్తున్న హిడ్మా ఓయం(34)తోపాటు అదే సెక్షన్‌లో డిప్యూటీ కమాండర్‌గా పనిచేస్తున్న సంబటి ఓయం(23), నిషిద్ధ మావోయిస్టు పార్టీ కాకడి పంచాయత్ క్రాంతికారి మహిళా ఆదివాసి సంఘటన్ ఉపాధ్యక్షురాలు గంగి మడ్కం(23), హుర్రేపాల్ పంచాయత్ సభ్యురాలు హంగి ఓయం(20) లొంగిపోయిన నక్సలైట్లలో ఉన్నారు.పోలీసులు, సిఆర్‌పిఎఫ్ అధికారుల ఎదుట 18 మంది నక్సల్స్ తమ ఆయుధాలు అప్పగించి లొంగిపోయారని ఎస్‌పి చెప్పారు. దక్షిణ బస్తర్‌లోని మావోయిస్టులకు చెందిన భైరంగఢ్, మలంగెర్ ఏరియా కమిటీలలో వీరంతా పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. మావోయిస్టుల సిద్ధాంతంలో నిస్పృహ చెంది వారంతా తమకు తాముగా లొంగిపోయారని, వారికి పునరావాస ప్యాకేజీ కల్పిస్తామని ఆయన తెలిపారు. దీంతో ఇప్పటి వరకు దంతెవాడ జిల్లాలో (738 మంది నక్సలైట్లు ప్రధాన

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్టస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.



ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.

పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## అత్యున్నత మార్కులు సాధించిన ఇద్దరు కవలలు -అక్క చెల్లి స్రవంతి శ్రావణి





**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్24:**ఇనుగుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల ఇనుగుర్తి నందు 2023-2024 విద్యా సంవత్సరానికి వెలువడిన ఫలితాలలో ద్వితీయ సంవత్సరం సిఈసి విభాగంలో ఎమ్.స్రవంతి 949/1000,ఎమ్.శ్రావణి 942/1000 అత్యున్నత మార్కులు సాధించారు.ఇద్దరు కవలలు కావడం విశేషం.ప్రథమ సంవత్సరం సిఈసి విభాగంలో వి.అంజలి 478/500,బి.ఐశ్వర్య 442/500 హెచ్ఈసి విభాగంలో డి.అక్షయ 432/500,జి.నవ్య శ్రీ 408/500 మార్కులు సాధించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.భాగ్యం,వైస్ ప్రిన్సిపల్ బి.వెంకయ్య,అధ్యాపకులు పాల్గొన్నారు.

## చిర్రా గోని సారయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్




**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్24:**ఇనుగుర్తి మండల కేంద్రంలోని కోమటిపెల్లి గ్రామంలో ఇటీవల కాలంలో కొంత అనారోగ్యంతో మరణించినటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రగోని సారయ్య కుటుంబాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్,డిసిసి జిల్లా అధ్యక్షులు జేన్న రెడ్డి భరత్ చందర్ రెడ్డి లుపరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చిర్రగోని సారయ్య కాంగ్రెస్ పార్టీకి చేసినటువంటి సేవలు మరువలేనివని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారి కుటుంబానికి అండదండగా నిలుస్తామని అన్నారు. సారయ్య ఆశయ భావాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు.ఒక కరడు కట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని చింతించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ ,డిసిసి ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి,చందు,మహేందర్ రెడ్డి,చిన్నాల కట్టయ్య, ఆయుబ్,యూత్ నాయకులు రాజు,గ్రామవాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచులు,వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్



**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్24:**ఇనుగుర్తి మండల కేంద్రంలోని కోమటిపెల్లి తండాలో ఇటీవల కాలంలో కొంత అనారోగ్యంతో మరణించినటువంటి సీనియర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు సపవాత్ రాంచంద్రు కుటుంబాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ డిసిసి జిల్లా అధ్యక్షులు జేన్న రెడ్డి భరత్ చందర్ రెడ్డి లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి చేసినటువంటి సేవలు మరువలేనివని అన్నారు.వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని వారి కుటుంబానికి అండదండగా నిలుస్తం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్,డిసిసి ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి, మహేందర్ రెడ్డి,కోమటిపల్లి అధ్యక్షులు ఆయుబ్,యూత్ నాయకులు రాజు,గ్రామవాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచులు,వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఇనుగుర్తి విద్యార్థినికి రాష్ట్ర స్తాయి ఉత్తమ మార్కులు

### -ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో దేవులపల్లి పూజిత కు 985/1000



**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్24:**ఇనుగుర్తి గ్రామానికి చెందిన దేవులపల్లి సునీల్ కుమార్ కుమార్తె దేవులపల్లి పూజిత నెక్కొండ టీఎస్ రెసిడెన్షియల్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం పూర్తి చేయగా నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు గానూ 985 మార్కులతో రాష్ట్ర స్తాయి ఉత్తమ ప్రతిభ కనబర్చడం జరిగింది. ఈ సందర్భంగా పూజిత ను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకుల బృందం,ఇనుగుర్తి గ్రామస్తులు,తన కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ఆరోగ్యానికి శ్రేష్టం కొబ్బరినీళ్లు

**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్24:**వేసవికాలం వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరూ ఎండ వేడి నుంచి తప్పించుకోవడానికి చల్లటి పానీయాలను సేవించడానికి ఇష్టపడతారు.అందుకోసం కూల్డ్రింక్ ల దుకాణాల వద్ద బారులు తీరుతారు.కానీ మండే ఎండలో కూల్డ్రింకులు సేవించడం వల్ల కొద్దిసేపటి చల్లదనం తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని వైద్య నిపుణులు అంటున్నారు.కుల్డ్ డ్రింక్స్ లను తాగడం కన్నా కొబ్బరినీళ్లు,పండ్ల రసాలు(ఐస్)లేనివి సేవించడం మేలని సూచిస్తున్నారు.కొబ్బరినీళ్లు ఆరోగ్యానికి చాలా మంచిదని అందరికీ తెలిసిన విషయమే.ఎందుకంటే ఈ కొబ్బరినీళ్లు శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తుంది.శరీరాన్ని చల్లబరుస్తుంది.రిఫ్రెష్ చేస్తుంది.అందరికీ అందుబాటులో ఉండే మధురమైన లేత కొబ్బరిబోండం నీటిలో అనేక ఔషధ విలువలున్నాయి.కొబ్బరి నీటిని ఏ కాలంలోనైనా తాగవచ్చు.వేసవిలో మాత్రమే కాదు ఏ కాలంలోనైనా తాగే పానీయాలలో ఇది ముఖ్యమైనది. ఆరోగ్యాన్నిచ్చేది కొబ్బరిబొండం నీటిలో అనేక ఔషధ విలువలు ఉన్నాయి.మామూలు రోజుల్లో ఎలా ఉన్నా వేసవిలో మాత్రం రోజుకు ఒక కొబ్బరి బొండం తాగితే వేసవి రుగ్మతల నుంచి రక్షణ లభిస్తుంది.దాహం తీర్చడమే గాక ఇందులో ఉండే మినరల్స్ శరీరానికి ఎంతో మేలు చేస్తాయని



పలువురు వైద్యనిపుణులు చెబుతున్నారు.అంతేకాకుండా కొబ్బరి నీళ్లలో శరీరానికి కావలసిన రోగ నిరోధక శక్తి పుష్కలంగా ఉంటుంది. వాత,పిత్త గుణాలను హరిస్తాయి.లేత కొబ్బరి నీటిలో కార్బోహైడ్రేట్స్ తక్కువగానూ,కొవ్వు పదార్థాలు అస్సలు ఉండవు.చక్కెర పరిమితంగానే ఉంటుంది. కొబ్బరి నీటిలో ఉండే పొటాషియం గుండెజబ్బులకు మంచిది.వేసవిలో చెమట కాయలు,వేడి కురుపులు తగ్గేందుకు కొబ్బరి నీటిని లేపనంగా వాడాలి.కొన్ని రకాల పొట్టలోని క్రిములు(పురుగులు)కొబ్బరి నీటి వల్ల చనిపోతాయి.అలాగే మూత్ర సంబంధమైన జబ్బులలోను,కిడ్నీలో రాళ్లు వంటి వాటికి ఇది మంచి ముందు గా పనిచేస్తుంది.మినరల్ పాయిజన్ కేసుల లో పాయిజన్ ని క్లియర్ చేస్తుంది.కొబ్బరి రక్త శుద్ధిలో కొబ్బరి నీళ్ళ పాత్ర అమోఘం.ఒక్క మాటలో చెప్పాలంటే కొబ్బరినీరు గ్లాసు పాలకంటే కూడా పుష్టికరం.ముఖ్యంగా కొబ్బరినీళు మహిళలకు చాలా ఆరోగ్యకరమైన ఆరోగ్యపు విలువను ఇస్తుంది.ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు సంతానోత్పత్తి కోసం కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాగుతుంటారు.ఇంకా మహిళలకు ఈ కొబ్బరి నీళ్లలో తల్లిపాలలో ఉండే లాక్టిక్ యాసిడ్ లాంటి సుగుణాలన్నీ కూడా కలగలిసి ఉన్నాయి.

**క్రిమిసంహారక మందుల నిలయాలుగా కూల్డ్రింక్స్:**

బూర్జువా కంపెనీలు వివిధ పేర్లతో తయారుచేస్తున్న కూల్డ్రింక్స్ లలో క్రిమిసంహారక మందులను కలుపుతున్నట్లు ఇదివరకు అనేక సర్వేలో వెల్లడి అయిన విషయం తెలిసిందే.క్రిమిసంహారక మందులతో పాటు ఎముకలను కరిగించే,కడుపులో మంటలు, దురద,క్యాన్సర్ లాంటి అనేక రకాల హానికరమైన విషపదార్థాలు ఉంటాయని వైద్యులు అంటున్నారు.

# కోదండ రామాలయం లో మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం

**తొలి అక్షరం/చెన్నారవుపేట(నర్సంపేట),ఏప్రిల్24:**ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా కోదండరామాలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ పూజలునిర్వహించడం జరిగినది.ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఒద్దిరాజు రామచంద్ర రావు,నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డా.గోగుల రానా ప్రతాపరెడ్డి,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి పుల్లారావు,నర్సంపేట పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ,ఖానాపుర్ మండల అధ్యక్షుడు రాజుయాదవ్,మాజీ పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్,మండల కార్యదర్శి బూడిద ముకేశ్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఈసం లక్ష్మినారాయణ,బొడ్రాయి నిర్వహణ కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

### -ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్24:**రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయనని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.బుధవారం బయ్యారం మండలంలో జరిగిన వినోబా నగర్ గ్రామపంచాయతీలో ఉప్పలపాడు ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ...మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ కార్నర్ మీటింగ్ జరిగింది.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపియడం ద్వారా దేశంలో రాష్ట్రంలో ఉన్న 30 లక్షల



నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేయడమే కాదు చైతన్యం కూడా రావాలి

**-చేయూత ఫౌండేషన్**

**గ్రామాభివృద్ధికి పాటు పడాలి**

**-రోడ్డుప్రమాద బాధిత**

**కుటుంబాలకు అండగా ఉంటా**

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్24:**సేవ చేయడమే కాదు చైతన్యం కూడా రావాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా,గార్ల మండలం, సత్యనారాయణ పురం గ్రామంలో ఆటో ప్రమాదంలో మృతి చెందిన డబ్బేటి బుచ్చి రాములుతో పాటు 8మంది మహిళలకు కాళ్ళు,చేతులు విరిగిపోయి ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న వారికీ చేయూతనిస్తూ..ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా నిత్యావసర సరుకులను బుధవారం పంపిణి చేస్తున్న చేయూత ఫౌండేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై పాల్గొని ప్రసంగిస్తూ..
చేయూత ఫౌండేషన్ పేదలకు బాసటగా నిలిచి సేవలు చేయడం



అభినందనీయం అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. నిరుపేదలు, విద్యార్థులు కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్షం చేయూత ఫౌండేషన్ అన్నారు.అభాగ్యులకు ఆకలి తీర్చే ఆపన్న హస్తం,నిరుపేదల సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న చేయూత ఫౌండేషన్ చైర్మన్ భూక్యా రమేష్ ను అభినందించారు.చేయూత ఫౌండేషన్ నిస్వార్థ సేవే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.చేయూత ఫౌండేషన్ గ్రామాభివృద్ధికి పాటు పడేలా పని చేయాలనీ సూచించారు.రోడ్డు ప్రమాదంలో కాళ్ళు,చేతులు, ప్రక్కటేముకలు విరిగిపోయి నిస్సయ స్థితిలో ఉన్న 9కుటుంబాలకు చేయూత ఫౌండేషన్ ద్వారా ఇచ్చిన బియ్యం,ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో గార్ల పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు,చేయూత ఫౌండేషన్ చైర్మన్ భూక్యా రమేష్,మాలోత్ సురేష్,రాజా,నాగేశ్వరావు, శ్రీను,యాంటోని,చిన్న,ఉమా,మల్లికాంబ,సుభద్ర పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వస్తే కరువే ప్రజల గొంతుకనై ప్రశ్నిస్తా

**-గ్యారంటీ లేని హామీల పై దొంగ ప్రమాణాలు**

**-రైతును నమ్ముకుని ఓట్లడగుతుంది**

**బిఆర్ఎస్ పార్టీ**

**-దేవుళ్ళను నమ్ముకుని ఓట్లడగుతుంది బీజేపీ**

**-ఎందరెదురొచ్చినా ఏకమై గెలిపిస్తాం**

**-కేసీఆర్ సేవాదళ అధ్యక్షులు బోడగం చంద్రారెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్24:**
కాంగ్రెస్ వస్తే కరువే ప్రజల గొంతుకనై ప్రశ్నిస్తామని కేసీఆర్ సేవాదళ అధ్యక్షులు బోడగం చంద్రారెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా మాలోత్ కవిత పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విలేఖరుల సమావేశంలో బోడుగం చంద్రారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ వస్తే కరువే వస్తుందనన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు కావాలని ప్రజలు ఆశపడి,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్దపు హామీలకు ఆకర్షితులై గెలిపించారన్నారు. ఇప్పుడుప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు ఎందుకు వేశామాని గోసపడుతున్నరని అన్నారు.రైతుబందు పెంచుడు దేవుడెరుగు ఉన్నది తుంచుతున్న కాంగ్రెస్ పార్టీ ని నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన



కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ లేని హామీలపై దొంగ ప్రమాణాలు చేస్తుందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో కరువును తెచ్చి కాంగ్రెస్ పార్టీ,దేవుళ్ళ పేరుతో బీజేపీ ఓట్లడుగుతుందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ రైతును నమ్ముకుని ఓట్లడగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల పరిస్థితి కాంగ్రెస్ పార్టీ వందరోజుల పాలనలో అగమ్యగోచరంగా మారిందని అన్నారు.గతంలో రైతన్న వర్షం పడకపోతే ఆకాశాన్ని చూసేది ఇప్పుడు కరెంట్ పోతే,కాళేశ్వరం నీళ్ళు రాకపోతే కేసిఆర్ వైపు చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్,బీజేపీ అభ్యర్థులు రాజకీయంగా కాలంచెల్లిన నేతలని విమర్శలు చేశారు.

# రూప్లాతండ బొడ్రాయి మహోత్సవ కార్యక్రమం

## -కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నవావత్ భూపాల్ నాయక్





**తొలి అక్షరం/మానుకోట,ఏప్రిల్24:** మానుకోట జిల్లా డోర్నకల్ నియోజకవర్గం సీరోలు మండలంలోని రూప్లాతండాలో నూతనంగా ఏర్పాటుచేసిన బొడ్రాయి మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కిసాన్ పరివార అధినేత,రాబోయే రోజుల్లో రాజకీయానికి కొత్త నడవడి సృష్టించే నవావత్ భూపాల్ నాయక్ నీ తండ వాసులు డిజె లతో,డప్పు చప్పుల్లతో లంబాడీ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలుకారు.అనంతరం పండితులు వేధ మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా భూపాల్ నాయక్ మాట్లాడుతూ...నేనొక రాజకీయ నాయకున్ని కాదు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చిన ప్రకారం భవిష్యత్తుకు భరోసా అనే హామీ ప్రస్తుతం ఎన్నికల కోడ్ నడుస్తుందన్నారు.ఎన్నికల కోడ్ అనంతరం ప్రజాప్రతినిధుల సహాకారంతో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని తెలిపారు. అలాగే యువకులు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండాలని కోరారు.యువరక్తం దేశ రాజకీయాలను మార్చగలరని గ్రామం,రాష్టం,దేశం భాగుపడాలంటే యువకులు రాజకీయాల్లోకి వచ్చి రాజకీయాన్ని సరైన మార్గంలో నడిపించాలన్నారు.అనంతరం బొడ్రాయి మహోత్సవ కార్యక్రమానికి విరాళం ప్రకటించి వారికున్న దైవ భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సంఘం(ఎల్ఎచ్పిఎస్)రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,ఎల్ఎచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు వాసు నాయక్,భూపాల్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గ మండలాల ఇంచార్జులూ ఏడేలి వెంకన్న, కారంపురి వెంకటేశ్వర్లు,రాందాస్,విష్ణు నాయక్, తమ్ముడు గణేష్,రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

# ఏఐటీయూసీ నుంచి సిఐటియు లో విలీనం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్24:** గతంలో విలీన పంచాయతీ కార్మికులుగా పని చేసి ప్రస్తుతం శ్రీకాకుళం నగరపాలక సంస్థలో కార్మికులుగా పని చేస్తున్న కార్మికులు ఏఐటీయూసీ నుంచి సిఐటియులో చేరిన సందర్భంగా శ్రీకాకుళం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు) శ్రీకాకుళం నగర కమిటీ లో సభ్యులుగా చేరిన కార్మిక నాయకులు మాడుగుల రాఘవ,అర్జీ జ్యోతి ప్రసాద్,అర్జీ కూలవతి, జలగొడుగుల గోవిందమ్మ,కోన ప్రసాద్,ముంజేటి తిరుమలరావు,అర్జీ భూషణరావు,ఎర్రంశెట్టి పైడిరాజులకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ శ్రీకాకుళం నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అరుగుల,గణేష్,నల్లపల్లి,బలరాం సిఐటియు కండువాలు వేసి యూనియన్ లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాడుగుల రాఘవ,జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ...సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా యూనియన్ చేపడుతున్న పోరాటాల వలన కార్మిక సమస్యలు పరిష్కారం అయ్యాయని వారు అన్నారు.నిజాయితీగా పనిచేసే యూనియన్ సిఐటియు అని అందువలన యూనియన్ లో చేరడం జరిగిందని వారు అన్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు మాట్లాడుతూ..కార్మికులపై పనివారం తగ్గించాలని,మున్సిపల్ కార్పొరేషన్ విస్తీర్ణపరిధి పెరిగిందని,దానికి తగినట్లుగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచాలని అన్నారు.పెరుగుతున్న పట్టణ అవసరాలు కనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచకపోవడంతో ఉన్న కార్మికుల పైనే విపరీతంగా పనిభారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న వేసవి తీవ్రత మరియు పని ఒత్తిడి కారణంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.పనిభారం బాగా పెరిగిందని, ఒక్కరే ఊడ్చడం,కాలువలు తీయడం,ఎత్తుకోవడం తలకుమించిన భారంగా ఉందని అన్నారు.ప్రతి ప్రాంతానికి ఈ మూడు పనులకు 3గురు చొప్పున కార్మికులను కేటాయించాలని డిమాండ్ చేశారు.తడి చెత్త, పొడి చెత్త సేకరించే వాహానాలకు కనీసం ఇద్దరు కార్మికులను కేటాయించాలని కోరారు.చెత్త తీసుకువెళ్ళే తోపుడుబళ్ళు, చెత్త బిన్ లు వారానికి సరిపడా పనిముట్లు(చీపుర్లు,కాల్వ బల్లలు,కొంకీలు,బుట్ట,మడ్ గేర్, చెత్త డబ్బాలు,మొదలైనవి) రెగ్యూలర్ గా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.పనిముట్లు లేకపోవడం వలన కార్మికులపై పనిభారం పడి ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల

సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి అల్లు సత్యనారాయణ,శ్రీకాకుళం పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు,ఏపీ మున్సిపల్ వర్కర్స్,ఎంప్లాయిస్ ఫెడరేషన్ శ్రీకాకుళం నగర కమిటీ నాయకులు ఏ.గురుస్వామి పాల్గొన్నారు.

# 15 స్థానాల్లో కాంగ్రెస్ విజయభేరి

-ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ

-రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవుతారు

-పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ సముద్రంలో కలవడం ఖాయం

-పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్24:** ఆగస్టు 15 లోపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తారని రైతు బాంధవుడుగా చరిత్రలో నిలిచిపోతాడని,మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు.బుధవారం ఆయన బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారంటీలు ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. ఎన్నికల అనంతరం మిగిలిన హామీలు కూడా అమలు చేస్తామన్నారు.ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం చేయాలో అర్థం కాక బస్సు యాత్ర పేరుతో నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.కెసిఆర్, కేటీఆర్,హరీష్ రావుల పదేళ్ల ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలే చోటుచేసుకున్నాయని విమర్శలు చేశారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీని ప్రజలు సముద్రంలో కలుపుతారని అన్నారు.రాష్ట్రంలోనే అన్నింటికంటే మహబూబాబాద్ పార్లమెంటు లో రెండు లక్షల మెజారిటీతో అభ్యర్థి బలరాం నాయక్ ని గెలిపించి తీరుతామన్నారు. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనే నని స్పష్టం చేశారు.

## దశ దిన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేత



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్24:** పినపాక మండలం సింగరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పున్నం పాపమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వీరిది నిరుపేద కుటుంబం కావడంతో ,దశ దిన కార్యక్రమానికి డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న సింగరెడ్డి పల్లి ఎంపిటిసి కంది సుబ్బారెడ్డి మానవత హృదయంతో అ కుటుంబాన్ని బుధవారం పరామర్శించి దశ దిన కార్యక్రమానికి రూ2వేల రూపాయలను మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గుదిబండ మధు సూదన్ రెడ్డి,అసు సాయిబాబా,గుండెబోయిన విజయ్, బూరుగడ్డ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కటకం లక్ష్మీనారాయణను పరామర్శించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్24:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామానికి చెందిన కటకం లక్ష్మీనారాయణ కొన్ని రోజుల క్రితం అనారోగ్య సమస్యతో బాధపడుతూ వరంగల్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోకాళ్ళ పాపారావు, మండల నాయకులు అత్తే సారయ్య,మళ్లూరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సాటి మనిషికి సహాయం చేయాలి

### -సత్యసాయి సేవా సమితి కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్



**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్24:** ఎదుటి మనిషికి సహాయం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఎంచుకున్న భగవంతుని ఇష్టమైన సేవ అని సహాయం కావలసిన వారిని గుర్తించి సహకరించాలని సత్య సాయి సేవ సమితి తరపున కురవి మండల కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరాధన ఉత్సవాలలో నారాయణ సేవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొరవి లోని శ్రీ వీరభద్ర స్వామివారి దేవాలయం వద్ద సుమారుగా 150 మందికి పులిహోర మజ్జిగ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ సేవా భావంతో కలిగి ఉండాలని అన్నారు.సత్యసాయి బోధించిన పవిత్ర మార్గం ఇదేనని ఆయన తెలిపారు.శ్రీ సత్య సాయి సేవ సమితి కురవి శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి తిరుమలరావు,లక్ష్మి, కర్నాటి మోహన్ రావు,యశ్వంత్,నాగమణి,సరిత, నవ్య, స్వరూప,మల్లేశ్వరి,మంజుల,రమాదేవి,లలిత, సాయి,వేమిశెట్టి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థుల ప్రభంజనం


**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్24:** విద్యాశాఖ విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో కెజిబివి జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు.ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపిసి విభాగం నంద జి.రశ్మిత 958 మార్కులు సాధించారు.బైపిసి విభాగం నందు సీఎచ్.అనూష912 మార్కులు సాధించారు.మొదటి సంవత్సరం ఎంపిసి విభాగం సిహెచ్ వెన్నెల 423/470 మార్కులు సాధించారు.బైపీసీ విభాగము నందు బి.త్రిష 374/440 మార్కులను సాధించారు.మొదటి సంవత్సరం మొత్తం 54 మంది విద్యార్థులకు గాను 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.ద్వితీయ సంవత్సరంలో 54 మంది విద్యార్థులకు గాను42 మంది ఉత్తీర్ణులైనారు.కళాశాల టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్ కే.రమా కుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ జక్కా అశోక్



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఏప్రిల్24:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని బోజెర్వు గ్రామంలో పలు శుభకార్యాలకు హాజరైన చెన్నరావుపేట మాజీ ఎంపీపీ జక్కా అశోక్ యాదవ్. బండి ఆగయ్య కుమారుడు శ్రవణ్-అఖిల అదేవిధంగారాధారపు బిక్షపతి కూతురు హరిత-రమేష్ ల వివాహ వేడుకకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మజ్జిక రాంబాబు,గ్రామాపార్టీ,అధ్యక్షులు,గడ్డలబిక్షపతి,బండిరమేష్ రవి,ఎల్లయ్య,రాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.ద

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్24:** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.బుధవారం నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి మల్లయ్య కుమారుడు అశోక్ – పూజిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించగా వారితో పాటు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నూనవత్ రాధ,నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, డోర్నకల్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటి సీతారాం రెడ్డి, మహబూబాబాద్ మండల మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత టియుడబ్ల్యూఐజేయు జిల్లా కౌన్సిల్ సభ్యులు మద్దెల శ్రీనివాస్ గౌడ్,తూళ్ల ప్రణయ్,ఓబీసీ జిల్లా ఆధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్,వెన్నాం క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు

### -మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు



**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్24:** మరిపెడ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యున్నతమైన మార్కులను సాధించి ప్రతిభను చాటారు.ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో బైపిసి విభాగం నందు బి.నవీన్ 911,ఏ.మధు 874,బి.అఖిల్ 871,ఎం.అనుష 837 మార్కులు సాధించారు.ఎంపీసీ విభాగం నందు బి.అనురాధ 811మార్కులు హెచ్ఈసి విభాగము నందు జి.గీతిక 578,జి.నవ్య 543 సాధించగా ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ విభాగంలో బి.సంకీర్తన 417మార్కులు, దేవరశెట్టి మనోహర్ 403మార్కులు,బైపీసీ విభాగంలో బి.సుదేష్ కుమారి 335 మార్కులు,టీ.తరుణ్ కుమార్ 279 మార్కులు సాధించారు.హెచ్ఈసి విభాగంలో పి సాయికుమార్ 347 మార్కులు, సిసి విభాగంలో పి జస్వంత్ 221 మార్కులు సాధించారు.అత్యుత్తమ మార్కులు సాధించిన కళాశాల విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు, అధ్యాపక,ఆజ్ఞాపకేతర బృందం అభినందనలు తెలియజేశారు.

## కవితమ్మ గెలుపు కోసం పెద్దమ్మ తల్లికి పూజలు



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్24:** మహబూబాబాద్ పార్లమెంటరీ ఎన్నికల్లో మాలోత్ కవిత భారీ మెజారిటీతో విజయం సాధించాలని పాల్వంచ శ్రీకనకదుర్గమ్మ(పెద్దమ్మ తల్లి) ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.మరోసారి ఎన్నికల బరిలో ఉన్న కవితమ్మ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తూ బుధవారం మండలంలోని మునిగలవీడు గ్రామ తాజా మాజీ సర్పంచ్ నల్లానీ నవీన్ రావు,జిల్లా బారాస పార్టీ నాయకులు నల్లాని నవీన్ రావు, యూత్ నాయకులు నల్లాని ప్రవీణ్ రావు,షేక్ యాకూబ్ పాషా,స్వర్గం రఘు యాదవ్ గడ్డి సీతారాములు,షేక్ అల్లి పాషా,జంపాల లింగరాజు తదితరులు మొక్కులు తీర్చుకున్నారు.

## మీనాక్షి వివాహా మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్శిక రాజు



**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్24:** బయ్యారం మండలంలోని కాచినపల్లి గ్రామపంచాయతీలో జరిగిన బచ్చల కృష్ణ-సునీత దంపతుల కుమార్తె మీనాక్షి ప్రధానం వివాహ మహోత్సవా వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్శిక రాజు హాజరై వారికి అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలోని గ్రామ పెద్దలు,యువతీ యువకులు అల్లెం సాంబశివరావు,షాట్ల వెంకన్న,అల్లెం కృష్ణ, బచ్చుల కృష్ణ,బచ్చుల నవీన్,కొట్టెం సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటిసి దంపతులు



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఎప్రిల్24:** నూతన వధూవరులైన అనిల్ దంపతుల వివాహ వేడుకలో మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.బుధవారం మండలోని కాచికల్ గ్రామ మాజీ సర్పంచ్ గణపురం సోమయ్య కుమారుడు మాజీ వార్డు మెంబర్ గణపురం అనిల్ తొర్రూర్ లో జరిగిన వివాహ వేడుకల్లో నెల్లికుదురు మాజీ జెడ్పిటిసి దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఏప్రిల్24:**చెన్నారావుపేట మండలం ఎల్లాయగూడెం మాధవనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంచాల శ్రీనివాస్-స్వర్ణ దంపతుల కూతురు దివ్యశ్రీ-నిఖిల్ ల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధిగా నూతన వదు వరులకు పీసీసీ సభ్యులు పెండెం రామనంద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్,చిప్ప ఈశ్వర్,బిట్ల మనోహర్,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్,మేడం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కాంగ్రెస్ నేత వెంకట్ నారాయణ భౌతికయానికి నివాళు లర్పించిన బెల్లం శ్రీనివాస్




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్24:**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హైదర్ సాయిపేట గ్రామ మాజీ సర్పంచ్ వెంకటనారాయణ 57 సంవత్సరాలు మంగళవారం రాత్రి గుండెపోటు తో మరణించారు.ఈ వార్త తెలుసుకున్న తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మండల జెడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్ వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ జెండా కప్పి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ... వెంకటనారాయణ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని అన్నారు.వారు లేని లోటు హైదర్ సాయిపేట గ్రామానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, బాలాజీ,గురు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కన్నుల పండుగగా సువారి గాంధీ నామినేషన్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్24:**మరి కొద్ది రోజులుగా జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆమదాలవలస నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాకా చేయుటకకు సువారి గాంధీ అభిమానులతో భారీ ఎత్తుతో అశేష జనవాహిని మధ్య నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ వేసిన అభిమానులు కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.సమయం అంతా జై గాంధీ అని నిదానంతో పట్నమంతా మారుమోగింది.నామినేషన్ అనంతరం సువారి గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. ఈ నియోజకవర్గ అభివృద్ధి ఆకాంక్షగా నేను ముందుకు సాగుతున్నానని అన్నారు.దానికి ప్రజలందరూ సహకరిస్తున్నారని అన్నారు.అదేవిధంగా జరగబోయే ఎన్నికల్లో అవినీతి పాలకులకు సమర గీతం పాడుతారని పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్సి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్24:**నెక్కొండ మండల కేంద్రంలోని మహేశ్వర గార్డెన్స్ లో శ్రీరంగం విజయ,సంపత్ కుమార్తె సౌమ్య,సురేష్ వివాహ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్సి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు లాయర్ కొమ్ము రమేష్ యాదవ్,తాటిపెల్లి శివకుమార్,దాసరి శ్రీనివాస్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి నివారణకు జల్లేపల్లి గ్రామంలో మంచినీటి బావి పూడిక తీ




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్24:**తిరుమలాయపాలెం మండల పరిధిలో గల జల్లేపల్లి గ్రామంలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టారు.గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా మంచినీటి బావులు పూడిక చేపట్టిన గ్రామపంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి సిబ్బంది గ్రామ శివారులో ఉన్నటువంటి మంచినీటి బావిని జెసిబి సహాయంతో పూడికతీత కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు.దీని ద్వారా గ్రామానికి తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించబడింది.మోటార్ల నుండి వాటర్ స్టోరేజ్ పంపు వరకు పైపుల ద్వారా వేసి పంపులో వాటర్ నింపి దాని ద్వారా ట్యాంకు ఎక్కిచ్చి అందరి ఇండ్లకు ఈరోజు మంచినీటిని పంపించడం జరిగింది అన్నారు.సమస్యకు పరిష్కారం చూపిన జల్లేపల్లి కి ఈ యొక్క సమస్య పరిష్కారం చేసినందుకు జల్లేపల్లి చల్లపల్లి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోట్ల కిరణ్,రేఖ,ముత్తయ్య,చిప్పరపల్లి రమేష్,దండ్యాల లచ్చయ్య,చిప్పరపల్లి వెంకన్న,ఆటో వెంకన్న పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సతీష్ ఇంటిపై పై ఉద్దేశపూర్వకంగా దాడి

**-అర్ధరాత్రి విద్యుత్ కనెక్షన్ కట్ చేసి దాడి చేసేందుకు ప్రయత్నం**

**-పోలీసులు పట్టించుకోకపోవడం శోచనీయం**


**-టీవిడబ్ల్యూజేఐజేయు వర్కింగ్ జర్నలిస్టుల్ నాయకులు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్24:** ప్రస్తుతం సమాజంలో పోలీస్ వ్యవస్థ నిద్ర అవస్థలో ఉండటం ఒక జర్నలిస్ట్ ఇంటిపై పలుమార్లు దాడి జరుగుతుంటే రక్షణ కల్పించలేని పోలీసులు సామాన్య మానవుడికి రక్షణ ఎలా కల్పిస్తారని స్థానిక మండలం ప్రజాప్రతినిధులు ప్రజలు ఆరోపిస్తున్నారు.మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోడ పట్ల సతీష్ ఫోటోగ్రఫీ,రిపోర్టర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఇట్టి గ్రామంలో అదే గ్రామానికి చెందిన కొందరు రౌడీ మూకలు సతీష్ ఎదుగుదలను వారో లేక ఉద్దేశపూర్వకంగా గతంలో సతీష్ కారుపై దాడి చేయగా అప్పటి పోలీసులు నామమాత్రపు కేసులు పెట్టి చేతులు దులుపుతున్నారు.మంగళవారం రాత్రి సుమారు 12గంటల సమయంలో సతీష్ ఇంట్లో నిద్రిస్తుండగా అదే గ్రామానికి చెందిన కొందరు యువకులు ఇంట్లోకి వచ్చే విద్యుత్తు లైన్ ను కట్ చేసి షార్ట్ సర్క్యూట్ అయ్యేవిధంగా ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రయత్నించగా సతీష్ ఇంట్లో ఉన్న కంప్యూటర్ పరికరాల్లో హార్డ్ డిస్క్ కాలిపోయింది. దానిలో పెళ్లిళ్లకు ఫంక్షన్లకు సంబంధించిన డేటా ఉండటంతో ఆయన మనోవేదన గురయ్యాడు. ఆకతాయిలను వెంటనే గుర్తించి వారికి చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే జర్నలిస్టులంతా ఏకమై జిల్లా కమిషనర్ కు కలెక్టర్కు ఫిర్యాదుతోపాటు జర్నలిస్టుల యూనియన్ అంతా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టివిడబ్ల్యూజేఐజేయు నాయకులు పప్పుల శ్రీనివాస్,మేకల నాగరాజు,కూరపాటి విజయకుమార్,గోవింద,సురేష్,ఎల్.ప్రవీణ్ కుమార్ పప్పుల ప్రసాద్ హెచ్చరించారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**-ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ బాబు**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్24:**ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో సత్తా చాటుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ బాబు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్టుగా ప్రిన్సిపల్ తెలిపారు.ఈ ఏడాది ఫలితాలు ప్రథమ సంవత్సర విద్యార్థులు 87మంది విద్యార్థులు ఉండగా 59 మంది విద్యార్థులు 68శాతం మంది ఉత్తీర్ణులైనారు.కాగా ద్వితీయ సంవత్సర విద్యార్థులు 70మంది విద్యార్థులు ఉండగా 64 మంది విద్యార్థులకు91.4శాతం ఉత్తీర్ణులైనట్టుగా తెలిపారు. ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఫలితాల వివరాలు చూసినట్లయితే బెల్లి మేఘన 959/1000 ఆదర్శ పాఠశాలలో ఎంపీసీ గ్రూపుగా మేఘన మొదటి స్థానంగా నిలువగా రెండవ ర్యాంకులో రేఖ గౌతమి 942గా నిలిచారు.బైపిసి గ్రూపులో ప్రథమ స్థానంలో గా తునికి గౌతమి 944 గా నిలవగా సిఈసి గ్రూపులో ప్రథమ స్థానంలో జి.ప్రవీణ్ 841 నిలిచారు.మొదటి సంవత్సర విద్యార్థులు ఫలితాలు వివరాలు ఎంపీసీ గ్రూపులో జే.చరణ్ 445/470 మార్కులతో ప్రథమ స్థానం ఉండగా, బైపిసి గ్రూపులో 418/440 మార్కులతో బేరి ఆనంద్ ప్రథమ స్థానంలో ఉండగా, సీఈసీ గ్రూపులో కోలా ఈశ్వర్ 348/500 మార్కులతో ప్రథమ స్థానంలో ఉన్నట్లుగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆనంద్ బాబు ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.

## అహెూ తాటి ముంజలు భలే మేలు



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్24:**వేసవిలో ఎండ వేడిని తట్టుకోవడం కోసం గ్రామాలలో ఉన్నవారు ఎక్కువగా తాటి ముంజలను ఇష్టపడతారు.వేసవికాలంలో లభించే ఈ తాటి ముంజలు వడదెబ్బ నుండి రక్షించడానికి అద్భుతంగా పనిచేస్తాయి అని భావిస్తారు.ఇదే తరుణంలో నరసింహుల పేట,మరిపెడ,దంతాలపల్లి,చిన్న గూడూరు,డోర్నకల్ తో పాటు వివిధ మండలంలోని వివిధ గ్రామాలలో గిరాకీ జోరుగా సాగుతుంది.వేసవి తాపానికి సేదతీరడానికి ఈ తాటి ముంజలు ఎంతో మేలు చేస్తుంది.

తాటి ముంజల్లో లభించే పోషకాలు:తాటి ముంజల్లో విటమిన్ బి,ఐరన్,కాల్షియం, సి,ఎ విటమిన్లు,జింకు పాస్ఫరస్,పొటాషియం,థయామిన్, రిబో ఫ్లేవిన్,నియాసిన్ వంటి బీ కాంప్లెక్స్ వంటి అనేక పోషకాలు ఉంటాయి.మూడు తాటి ముంజలు ఒక కొబ్బరి బొండంతో సమానమని నిపుణులు చెప్పుతున్నారు.ఎండాకాలంలో మన శరీరంలో నీరు వేగంగా ఖర్చువుతుంది.ఈ క్రమంలో మనం డీహైడ్రేషన్ బారిన పడతాం.అయితే అలాంటి పరిస్థితిలో తాటి ముంజలను తింటే శరీరంలోకి ద్రవాలు వచ్చి చేరతాయి.డీహైడ్రేషన్ బారి నుంచి బయట పడవచ్చు. జీర్ణ సంబంధ సమస్యలు తొలగిపోతాయి.గ్యాస్, అసిడిటీ,మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోయి తీసుకున్న ఆహారం బాగా జీర్ణం అవుతుంది. అరటిపండులో ఎంత పొటాషియం ఉంటుందో తాటి ముంజలలో కూడా అంతే మొత్తంలో పొటాషియం ఉంటుంది.అందువల్ల తాటి ముంజలను తినటం వలన రక్త సరఫరా మెరుగుపడి రక్తపోటు కంట్రోల్ లో ఉంటుంది.దాంతో గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది.శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగిపోయి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్24:**మండవ విజయలక్ష్మి వెంకటప్రసాద్ ల ప్రథమ పుత్రిక శ్రీముఖి(ఎంటెక్,పీహెచ్డీ),డాక్టర్ రవికుమార్ (ఎంటెక్,పిహెచ్డీ) ల వివాహం బుధవారం హైదరాబాద్ ఇంజాపూర్ నాగార్జునసాగర్ రోడ్డు లోని వీఏంఆర్ కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది.ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్, టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆయన సతీమణి దామిని లు నవ వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తజంట వారి వైవాహిక జీవితంలో దినదినాభివృద్ధి చెందుతూ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వారు ఆశీర్వదించారు.ఎంతో ఘనంగా,అంగరంగ వైభవంగా జరిగిన ఈ వివాహ మహోత్సవానికి రాజకీయ ప్రముఖులు,బంధు మిత్రులు నవ వధూవరులను ఆశీర్వదించారు.

## శ్రీ చైతన్య కాలేజీలో ప్రభంజనం



**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్24:**కురవి మండలం మోదుగుల గూడెం గ్రామంలో ఒక సామాన్య నిరుపేద కుటుంబం లో పుట్టి అసాధారణ ప్రతిఫలం కనబరిచిన అలుపెరగని తల్లిదండ్రుల శ్రమకు తగ్గట్టుగా శ్రీ చైతన్య ఖమ్మం కాలేజీలో టాపర్ గా నిలిచి వారి తల్లిదండ్రులు అయిన గునిగంటి వీరన్న-రమ దంపతుల కుమారుడైన గునిగంటి లవణ్ కుమార్ ఇంటర్ ఎంపీసీ 978 మార్కులతో శ్రీ చైతన్య కాలేజీ టాపర్ గా నిలిచి వారి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేశాడు.ఇలాంటి విద్యార్థులను వారి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన శ్రీ చైతన్య కాలేజ్ టాపర్ గా నిలిచిన గునిగంటి లవన్ కుమార్ కు కళాశాల యాజమాన్యం వారి తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు కష్టపడి చదివి కాలేజీ టాపర్ గా నిలిచినందుకు మోదుగుల గూడెం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో సహజ సేంద్రీయ ఉత్పత్తుల దుకాణం ప్రారంభం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్24:**శ్రీకాకుళం జిల్లా కొత్తూరు డివిజన్ బూర్జ మండలం బూర్జ యూనిట్ పరిధిలో పాలకొండ ఎడిఎ రత్నకుమారి అధ్వర్యంలో శ్రీ రామ సహజ,సేంద్రియ ఉత్పత్తులు షాపు పాలకొండలో ప్రారంభం చేయటం జరిగింది.ఈ షాపు లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన సురక్షితమైన,ఆరోగ్యకరమైన,దంపుడు బియ్యం,దేశీయ విత్తనములు,అన్ని రకాల పప్పులు,చిరుధాన్యాలు మరియు పిండి,బెల్లం,కారం, హెర్బల్ పౌడర్లు,గానుగ నూనె సరళమైన ధరలో లభించును.ఈ అవకాశం నగర ప్రజలందరూ వినియోగించగలరని షాపు యజమాని కొరడం జరిగింది.అలానే సాంబ బియ్యం,ఆర్జిఎల్ (సియ్యారి) బియ్యం కూడా లభించును.ఈ కార్య క్రమానికి శ్రీకాకుళం అడిషనల్ డిపిఎం ధనుంజయరావు,ఎడిఎ రత్నకుమారి,ఎన్ఎఫ్ఎ ముసలయ్య,ఎంటిఎస్ చిన్నమ్ముడు,సూర్య నారాయణ,కృష్ణ,లక్ష్మను నాయుడు,యూనిట్ ఇన్చార్జి జనార్ధనరావు,సత్య నారాయణ,బూర్జ వివిఎ లు, బూర్జ యూనిట్,పాలకొండ ఐసిఆర్పి లు, రైతులు హాజరు కావటం జరిగింది.

## పూతలపట్టు లో 5 నామినేషన్లు-ఆర్వో చిన్నయ్య




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్24:** పూతలపట్టు లో బుధవారం 5 నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో చిన్నయ్య ఓ ప్రకటనలో తెలిపారు. బిఎస్పీ పార్టీ తరపున నాగేశ్వరావు,స్వాతంత్ర అభ్యర్థులుగా ప్రవీణ్ కుమార్,రాజా,అఖిల భారత జన సంఘం పార్టీ తరపున విశ్వనాధ సాయిమోహన్,ఆల్ ఇండియా మహిళా ఎంప్రొటెంట్ పార్టీ తరపున నవీన్ నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.

**నేడు ఆఖరి నామినేషన్లు:** గురువారం తో నామినేషన్ల గడవు ముగియునుందని ఆర్వో చిన్నయ్య తెలిపారు.ఉదయం 11గంటల నుండి సాయంత్రం 3గంటలకు వరకు నామినేషన్లు తీసుకోబడునని తెలిపారు.3గంటలు తర్వాత కొత్త నామినేషన్లు తీసుకోబడదని తెలిపారు.నామినేషన్లు వేయు అభ్యర్థులు పైన తెలిపిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు.